News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :241 | ఖమ్మం | శనివారం అక్టోబర్ 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## భారత్ మా ప్రియ మిత్రదేశం..
### పాకిస్థాన్ కు అఫ్గాన్ స్ట్రాంగ్ వార్నింగ్..

న్యూ ఢిల్లీ: భారత్, అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రులు సంయుక్తంగా పాకిస్థాన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ పాక్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశ భూభాగం లోకి ఏ దేశాన్ని కూడా అనుమతించేది లేదని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

### పోలీసుల పై రెచ్చిపోయిన
## పేర్ని నాని




మాజీ మంత్రి పేర్నినాని పోలీసుల పై రెచ్చిపోయారు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌లో సీఐతో వాగ్వివాదానికి దిగారు మాజీ మంత్రి. ఇటీవల పేర్ని నాని నాయకత్వంలో మెడికల్ కాలేజ్ వద్ద వైసీపీ శ్రేణులు నిరసనకు దిగారు. అయితే అనుమతులు లేని నిరసనలో

వివరాలు 2లో..

# రియల్ ఎస్టేట్ పడిపోతే
# ఎకరా 170 కోట్లకు కొంటరా?
## రియల్ ఎస్టేట్ అంటే నిర్మాణాలు కాదు నమ్మకం

- హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న భట్టివిక్రమార్క
- ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి



హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రభుత్వ వేలంలో ఎకరం భూమి రూ. 177 కోట్లకు అమ్ముడుపోవడం నగర రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో తెలియజేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ నరేడ్కో ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం పట్టణాభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ. 10,000 కోట్లు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం దాదాపు రూ. 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరే ఇతర నగరంలో లేని విధంగా హైదరాబాద్‌లో 24 గంటలు నాణ్యమైన విద్యుత్, మంచినీటి సరఫరా జరుగుతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నగరంలో ఎలక్ట్రికల్ బస్సులే నడుస్తాయని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. రియల్టర్లు, బిల్డర్లను సంపద సృష్టికర్తలుగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ఆయన అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### హైదరాబాద్ లో11 వందల కోట్ల ప్రభుత్వ
## భూమిని కాపాడిన హైడ్రా..



- 12.50 ఎకరాల భూమి స్వాధీనం
- ప్రభుత్వ భూమి అంటూ బోర్డుల ఏర్పాటు
- బంజారాహిల్స్‌లో భూమి విలువ రూ.750 కోట్లు

వివరాలు 2లో..

గ్రేటర్ పరిధిలో హైడ్రా శుక్రవారం వివిధ ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించి, సుమారు 12.50 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. ఈ భూమి విలువ రూ.1100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. బంజారాహిల్స్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఒకేసారి నాలుగు ప్రాంతాల్లో కబ్జాలను తొలగించి, ప్రభుత్వ భూమిని కాపాడింది.

**నగరం నడిబొడ్డున.. బౌన్సర్లు, వేట కుక్కలు పెట్టి**

షేక్‌పేట మండలం బంజారాహిల్స్ రోడ్డు నంబర్?10లోని సర్వే నంబర్?403లో ఐదెకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఆక్రమణల నుంచి విడిపించింది. ఈ భూమి విలువ రూ. 750 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బసవతారకం క్యాన్సర్?దవాఖాన పక్కన ఉన్న ఈ స్థలంలో పార్థసారథి అనే వ్యక్తి.. లేని సర్వే నంబర్?(403/52)తో అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ సృష్టించి కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక్కడే తాగునీటి వ్యవస్థ కోసం 1.20 ఎకరాల భూమిని జలమండలికి కేటాయించినప్పటికీ, అక్కడ పనులు చేయకుండా

## ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

- ఫిన్‌టెక్ స్టార్టప్ ల నిధుల సేకరణలో భారత్‌కు మూడో స్థానం
- ఈ ఏడాది తొలి 9 నెలల్లో 1.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- తొలి దశ స్టార్టప్‌లకు పెరిగిన నిధులు.. తర్వాతి దశలో తగ్గుదల
- ఫిన్‌టెక్ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన బెంగళూరు
- కొత్తగా రెండు యూనికార్న్‌ల ఆవిర్భావం.. 23 టేకోవర్లు నమోదు





భారత ఫిన్‌టెక్ రంగం ప్రపంచ వేదికపై తన బలాన్ని చాటుకుంటోంది. స్టార్టప్‌లకు నిధుల సమీకరణలో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా భారత్ అవతరించింది. 2025 మొదటి తొమ్మిది నెలల్లో మన దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు ఏకంగా 1.6 బిలియన్ డాలర్ల

వివరాలు 2లో..

### ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకోవాలి...
## వెంటనే ఎన్నికలు జరిపించాలి

- బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తామన్న ఈటల
- తమిళనాడులో రిజర్వేషన్లను అధ్యయనం చేసి రావాలని చెప్పానన్న ఈటల
- ప్రజలను గోల్‌మాల్ చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఈటల



వివరాలు 2లో..


### డీజీపీ ఎదుట లొంగిపోయిన
## ముగ్గురు మావోయిస్టులు

- కుంకటి వెంకటయ్య, మొగిలిచర్ల వెంకట్రాజు, తోడెం గంగ లొంగిపోయినట్లు డీజీపీ వెల్లడి
- సైద్ధాంతిక విభేదాల కారణంగా పోలీసులు ఇచ్చిన పిలుపుతో లొంగిపోయారన్న డీజీపీ
- ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొగిపోయారని వెల్లడి



వివరాలు 2లో..

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణలో పొలిటికల్ హీట్




- బీజేపీ అసలు దోషి అంటున్న సీపీఐ సాంబశివరావు
- రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పు పట్టిన బీసీ సంఘాల నేత కృష్ణయ్య
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయన్న బీజేపీ రాంచందర్ రావు
- చిత్తశుద్ధితో ప్రయత్నించామంటున్న పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్
- ఢిల్లీలో కొట్లాడితే వస్తామంటున్న బీఆర్ఎస్ నేత హరీశ్ రావు

వివరాలు 2లో..

## కేంద్రం అండతో బనకచర్లపై ఏపీ దూకుడు!
## డీపీఆర్ తయారీకి టెండర్లు ఆహ్వానం



- ఈ నెల 8 నుంచే అందుబాటులోకి.. 22 వరకు గడువు
- ప్రాజెక్టు టెక్నో ఎకనామికల్ అప్రైజల్స్ ఆపే
- ఉద్దేశం లేదని తెలంగాణకు కేంద్రం లేఖ
- పీపీఏ, సీడబ్ల్యూసీకి ఫిర్యాదు చేసిన రాష్ట్ర అధికారులు
- వెంటనే టెండర్ల ప్రక్రియ నిలిపివేయాలని డిమాండ్

పోలవరం - బనకచర్ల (పీబీ) లింక్ ?ప్రాజెక్టు విషయంలో ఏపీ, కేంద్రం ఒక్కటయ్యాయి. ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు కర్నాటక, తాజాగా మహారాష్ట్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని ఏపీ సీఎం చంద్రబాబు..

వివరాలు 2లో..

## వెండే బంగారమాయెనా..!
## ఒక్కరోజే రూ.8,500 జూమ్

న్యూఢిల్లీ: వెండి ధరలు శుక్రవారం (అక్టోబర్ 10) ఒక్కరోజే రూ.8,500 పెరిగి ఢిల్లీలో కిలోకి రూ.1,71,500కు చేరాయి. ఇది ఆల్‌టైం రికార్డు ధర. గ్లోబల్ అనిశ్చితుల మధ్య బంగారం, వెండి వంటి సేఫ్ అసెట్స్‌లోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. దీంతోపాటు వెండి సప్లయ్‌లో ఇబ్బందులతో దీని ధరలు చుక్కలనంటుతున్నాయి. గత మూడు సెషన్లలో వెండి ధర కిలోకి రూ.17,500 పెరగడం విశేషం. గురువారం ఇది రూ. 1,63,000 వద్ద ముగిసింది. ఇదిలా ఉండగా,

వివరాలు 2లో..




### పాపం ట్రంప్..ఏడు యుద్ధాలు
## ఆపినా నోబెల్ రాలె!!




- ప్రపంచ హాట్ టాపిక్ గా శాంతి బహుమతి
- వెనిజులా మహిళకు అత్యున్నత పురస్కారం
- నోరు విప్పని అమెరికా అధ్యక్షుడు

ఢిల్లీ: నోబెల్ శాంతి బహుమతిపై ఆశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు నిరాశే మిగిలింది. ప్రపంచంలో శాంతి స్థాపనకు తాను ప్రయత్నం చేస్తున్నానని, తన వద్ద ఉన్న టారిఫ్స్ అనే ఆయుధంతో శాంతి నెలకొల్పుతున్నానని చెప్పుకుంటూ వస్తున్న ట్రంప్ కు ఎదురు దెబ్బ తగిలింది. ఈ సారి ప్రజాస్వామ్య పరిరక్షణ హక్కుల కోసం పోరాటం చేస్తున్న వెనుజులా ప్రతిపక్షనేత మరియా కొరీనా మచాడోకు నోబెల్ శాంతి బహుమతి దక్కింది. 2025 నోబెల్ శాంతి బహుమతికి డొనాల్డ్ ట్రంప్ మిస్ కావడం ఇపుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అణు శక్తులైన భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం ఆపానని, ప్రపంచ వ్యాప్తంగా ఏడెనిమిది యుద్ధాలను ఆపేశానని కూడా ట్రంప్ చెప్పుకున్నారు.

కోట్లాది మంది ప్రాణాలను కాపాడానని, తనకు నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వాల్సిందేనంటూ మంకు పట్టు పట్టారు. పాకిస్తాన్ తోపాటు ఇజ్రాయెల్‌తోనూ తన పేరును నోబెల్ శాంతి పురస్కారానికి సిఫారసు చేయించుకున్నారు.

వివరాలు 2లో..

## వెండే బంగారమాయెనా..! ఒక్కరోజే రూ.8,500 జూమ్

మొదటి పేజీ తరువాయి
బంగారం ధరలు శుక్రవారం రికార్డు స్థాయిల నుంచి తగ్గాయి. 99.9శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.600 తగ్గి 10 గ్రాములకు రూ.1,26,000 కు చేరింది. డాలర్ బలహీనత, ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గింపు అంచనాలు, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు బులియన్ మార్కెట్‌కు మద్దతునిస్తున్నాయి. వెండి తీవ్ర సరఫరా సమస్యలను ఎదుర్కొంటోందని మోతీలాల్ ఓస్వాల్ ఎనలిస్ట్ మానవ్ మోదీ అన్నారు. అంతర్జాతీయంగా, వెండి ధర ఔన్స్ (28 గ్రాములకు) 50.01 డాలర్ల వద్ద , బంగారం ధర 3,992.80 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకోవాలి...

# వెంటనే ఎన్నికలు జరిపించాలి

:తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు రావడం బీజేపీ ఆకాంక్ష అని, పార్టీ ఎల్లప్పుడూ బీసీల వెంటే ఉంటుందని ఆ పార్టీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడికి రమ్మన్నా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. తమిళనాడులో ఈ రిజర్వేషన్లు విజయవంతమయ్యా యని, అక్కడ అధ్యయనం చేయాలని గతంలో తాను చాలాసార్లు సూచించానని గుర్తు చేశారు. దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిగినవి షెడ్యూల్డ్ ట్రైబల్, షెడ్యూల్ క్యాస్ట్ అని, వారి జనాభా ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 90 శాతం మంది ఉంటే 90 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ చెప్పి నట్లు గ్రామ స్వరాజ్యం జరగాలంటే గ్రామ సచివాల యాలు, మండల కార్యాలయాలు, జిల్లా పరిషత్తులు సమర్థంగా నడవాలని అన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలు రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎన్నికలు జరుపుతామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పుడు ప్రజలకు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.

**కోర్టులు రిజర్వేషన్లను కొట్టి వేశాయి**

మహారాష్ట్రలో ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా పదవులు పోయాయని గుర్తు చేశారు. బీహార్‌లో, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉన్నప్పటికీ రిజర్వేషన్లను కోర్టులు కొట్టివేస్తే ఏమీ చేయలేకపోయామని అన్నారు. దేశంలో ఇంత చరిత్ర కళ్ళ ముందు కనిపిస్తున్నా కాంగ్రెస్ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయటం మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ ప్రభు త్వం మోసం చేయకుండా, 42 శాతం రిజర్వేషన్‌తో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో పనిచేసిన వార్డు మెంబర్లు, సర్పంచులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నారని, వీరికి మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. గత దసరాకు ఇస్తామని చెప్పిన బిల్లులు ఈ దసరాకు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. పనులు చేసిన వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలోపే పాత బిల్లులన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు.

**రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ ఛార్జీలు రావడం లేదని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఔట్**

సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని అన్నారు. విద్యార్థులకు భోజనం పెట్టలేని పరిస్థితుల్లో సరఫరాదారులు కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు కనీసం అన్నం పెట్టాలనే ఆలోచన కూడా లేదా అని మండిపడ్డారు.అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గెస్ట్ లెక్చరర్లు సైతం వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన సరిగా లేదనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ గెలుపు రేవంత్ రెడ్డిదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, అన్ని వర్గాలు కేసీఆర్‌ను కాదనుకుని ఓటు వేయడం వల్ల గెలిచారని అన్నారు.

**ఇది ప్రజాస్వామ్యమనే విషయం మర్చిపోవద్దు**

ఆరోగ్యం, విద్యతో పాటు వివిధ శాఖల్లో ఉన్న చిన్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అదే రోజు చెక్కులు అందజేస్తామని చెప్పిన హామీ నెరవేరలేదని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడుతున్నారని, కానీ మీరు అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. అప్పుల గురించి గతంలో ఎన్నోసార్లు అసెంబ్లీలో మాట్లాడారని గుర్తు చేశారు. అన్నీ తెలిసి కూడా హామీలు ఎందుకు ఇచ్చారని నిలదీశారు. ఎండాకాలంలో కొనుగోలు చేసిన సన్న వడ్లకు ఇప్పటి వరకు రూ. 500 బోనస్ రాలేదని, రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో జరగలేదని విమర్శించారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణలో పొలిటికల్ హీట్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన జీవో నంబర్ 9పై స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెరిగింది. దీని ప్రభావం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ పై పడింది. దీంతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలకు బ్రేకులు పడ్డాయి. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏక గ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన విషయం తెలిసిందే. తర్వాత పంచాయతీరాజ్ చట్టం 2018లో సవరణలు చేస్తూ మరో ఆర్డినెన్స్ ను జారీ చేసింది. ఆ తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును గవర్నర్ న్యాయ సమీక్ష కోసం కేంద్ర హోంశాఖకు, అటు నుంచి రాష్ట్ర ప తికి పంపారు.

పార్లమెంటులో ప్రవేశపెట్టి తొమ్మిదో షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహించింది. ఆతర్వాత జీవో నంబర్ 9 జారీ చేయడంతో.. దాని ఆధారంగా ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దీనిని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు నిన్న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. దీనిపై రాష్ట్రంలోని పార్టీలన్నీ ఘాటుగా స్పందించాయి. బీసీ రిజర్వేషన్లకు అసలు దోషి బీజేపీ అని సీపీఐ నేతన కూనం నేని సాంబశివరావు విమర్శిస్తున్నారు. బీజేపీ ఎంపీ, బీసీ నేత ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వం తీరును తప్పు పట్టారు. కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై అనుమానాలున్నాయని అన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత స్టే ఇవ్వడం దారుణమని చెబుతున్నారు. రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకోవచ్చని రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ లో స్పష్టంగా ఉందని అన్నారు. కానీ, రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. బీసీలు ఎంత ఉన్నారో.. తమకు అంత రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు అంటున్నారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతుందని చెబుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే రిజర్వేషన్లు పెంచాల్సిన బాధ్యత ఉందంటున్నారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించిందని, బీజేపీ రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టి ఉంటే ఈ సమస్యే వచ్చేది కాదన్నారు. ఢిల్లీలో కొట్లాడితే వస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చెబుతున్నారు. తొమ్మిదో షెడ్యూల్ లో పెడితేనే న్యాయం జరుగుతుందని పదే పదే చెప్పినా సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని బీఆర్ఎస్ శాసన మండలి పక్ష నేత మధుసూదనా చారి అంటున్నారు.

# హైదరాబాద్ లో11 వందల కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా..

అడ్డుకున్నట్లు మరో ఫిర్యాదు వచ్చింది. దీంతో హైడ్రా ఫీల్డ్?లెవెల్?లో పరిశీలన జరిపిన హైడ్రా ఈ ఆక్రమణలను తొలగించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమిగా గుర్తించే బోర్డులు ఏర్పాటు చేసింది. పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. కబ్జా చేసిన స్థలంలో ఫెన్సింగ్ వేసి షెడ్లు నిర్మించాడని, బౌన్సర్లను కాపాలా పెట్టి ఎవరూ రాకుండా అడ్డుకున్నాడని, వేట కుక్కలతో అక్కడికి వచ్చినవారికి భయపెట్టాడని కంప్లయింట్స్? వెళ్లాయి. దీంతో హైడ్రా అక్కడి ఆక్రమణలను నేలమట్టం చేసి ప్రభుత్వ భూమి అంటూ బోర్డు ఏర్పాటు చేసింది.

**గాజుల రామారం, మేడ్చల్?లో..**

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం మహాదేవపురంలో పార్కులు, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన 3.50 ఎకరాల స్థలంలో ఆక్రమణలను కూడా హైడ్రా తొలగించింది. మేడ్చల్ విలేజ్‌లో ఏజీ ఆఫీసు ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ లేఔట్‌లో పార్కులు, రహదారుల కోసం కేటాయించిన మూడెకరాల భూమిని కూడా కబ్జా నుంచి విముక్తి చేసింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం తట్టి అన్నారం విలేజ్‌లోని శ్రీలక్ష్మి గణపతి కాలనీలో 680 గజాల పార్కు స్థలంలో ఆక్రమణలను నేలమట్టం చేసింది. ఇక్కడ ఓ వ్యక్తి 270 గజాల ప్లాట్‌ను తనదంటూ పాగా వేసేందుకు ప్రయత్నించగా, స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా చర్యలు తీసుకొని, స్థలాన్ని కాపాడి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

**నల్ల చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి**

కూకట్?పల్లి: కూకట్?పల్లి నల్ల చెరువుని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను హైడ్రా కమిషనర్?ఆదేశించారు. నల్ల చెరువు సుందరీకరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో 17 ఎకరాలకు కుదించుకుపోయిన చెరువుని కబ్జాదారుల నుంచి కాపాడి 27 ఎకరాలకు పెంచామని గుర్తు చేశారు.

చెరువు చుట్టూ పాత్? వేను వాకర్స్?కు అనుకూలంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. చెరువు ప్రధాన ప్రవేశ ద్వారం వెడల్పు పెంచాలని, అందరికీ ఉపయోగపడేలా పార్కుని అభివృద్ధి చేయాలని ఆయన జలమండలి అధికారులకు సూచించారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా కాలువ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు.

# పాపం ట్రంప్..ఏడు యుద్ధాలు ఆపినా నోబెల్ రాలె!!

నోబెల్ శాంతి పురస్కార ప్రకటనకు కొద్ది గంటల ముందు ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేలా చేశారు. ఈ నెల 5 డెడ్ లైన్ పెట్టి మరీ.. అటు నెతన్యాహూ, ఇటు హమాస్‌ను తనదైన శైలిలో దారికి తెచ్చుకొని డీల్ కంప్లీట్ చేశారు. దేవుడి ఆశీర్వాదంతో శాంతిని తీసుకొచ్చాను అంటూ ట్రంప్ ఘనంగా ప్రకటించుకున్నారు. గాజాలో ఇక శాంతి వర్ధిల్లుతుందని చెప్పుకున్నారు. ఇదే తరుణంలో వైట్ హౌస్ సైతం ట్రంప్ పీస్ ప్రెసిడెంట్ అని పేర్కొనడం విశేషం.

**నామినేషన్ చేసింది వీళ్లే!**

ఆపరేషన్ సింధూర్ ముగిసిన కొద్ది రోజుల తర్వాత జూన్ నెలలో డొనాల్డ్ ట్రంప్ పేరును పాకిస్తాన్ నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ చేసింది. జులై లో ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహూ కూడా నోబెల్ శాంతి పురస్కారానికి రికమండ్ చేశారు.థాయ్‌లాండ్-కాంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి చేసిన కృషికిగానూ.. కాంబోడియా ప్రధాని హన్ మానెట్ ట్రంప్ పేరును నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ చేశారు. 'మీకు నోబెల్ శాంతి బహుమతి వస్తుందని అనుకుంటున్నారా?' అని జర్నలిస్టులు అడిగిన ప్రశ్నంకు 'అదంతా నాకు తెలీదు. కానీ మనం ఏడు యుద్ధాలు ఆపామని మార్కో రూబియో చెబుతున్నాడు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగింపుకొచ్చినట్టే. చరిత్రలో ఇన్ని యుద్ధాలు ఆపినవాళ్లు నాకు తెలిసి ఎవరూ లేరు. నాకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వకపోవడానికి కారణమేంటో వాళ్లు గుర్తించాలి' అన్నారు.

ట్రంప్ చెబుతున్న లిస్టులో ఉన్న వాటిలో ఈజిప్ట్-ఇథియోపియా మధ్య ఘర్షణల్లేవ్. ఇథియోపియా బ్లూ నైలు నదిపై నిర్మించిన డ్యామ్ విషయంలో ఈజిప్ట్‌తో అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఇక సెర్బియా-కొసోవో మధ్య ఉద్రిక్తతలు సాయుధ సంఘర్షణ దాకా వెళ్లనేలేదు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సైనిక సంఘర్షణలను ట్రంప్ ఆపారు. భారత్-పాక్ మధ్య సైనిక సంఘర్షణను తాను ఆపానని ట్రంప్ పదే పదే చెప్పుకున్నారు. కానీ భారత్ మాత్రం ట్రంప్ జోక్యాన్ని ఖండించింది. నోబెల్ శాంతి పురస్కార ప్రకటనకు కొద్ది గంటల ముందు ఆగమేఘాల మీద ఇజ్రాయెల్-హమాస్ మధ్య శాంతి ఒప్పందం కుదర్చగలిగారు. ఇదొక్కటి మాత్రం చేయగలిగారు. దీంతో ట్రంప్ స్టేట్ మెంట్లను కమిటీ పెద్దగా పట్టించుకోలేదని సమాచారం.

# డీజీపీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

:తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ముగ్గురు కీలక మావోయిస్టులు లొంగిపోయారు. మావో యిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కాం ణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు వారు లొంగిపోయినట్లు డీజీపీ మీడియాకు తెలి పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్లు తెలిపారు.ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై, ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు చెప్పారు. పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారని, 35 ఏళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలవాలనుకున్నట్లు డీజీపీ చెప్పారు.హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు 11 ఏళ్ళ వయస్సులో విప్లవ గీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరాడని డీజీపీ వెల్లడించారు. 1993లో నర్సంపేట దళంలో చేరి, వివిధ హోదాల్లో పని చేసినట్లు చెప్పారు. ఇప్పుడు తన భార్య గంగతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు చెప్పారు. ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు.

# కేంద్రం అండతో బనకచర్లపై ఏపీ దూకుడు!

మొదటి పేజీ తరువాయి
తన మిత్ర పక్షమైన బీజేపీ అండతో బనకచర్లపై వేగం పెంచారు. ఈ క్రమంలో డిటెయిల్డ్? ప్రాజెక్ట్? రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం ఈ నెల 8న టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్? డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. ఈ నెల 22న ఉదయం 11 గంటల వరకు టెండర్?డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్?డిపాజిట్?రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ.. పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ విషయమై 20 రోజుల క్రితమే తెలంగాణ సర్కార్‌కు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్?అప్రైజల్స్?ఇవ్వబోతున్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కొద్ది నెలల క్రితం కేంద్రానికి ఏపీ సమర్పించింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దంటూ కేంద్ర మంత్రికి సీఎం రేవంత్? రెడ్డి లేఖ రాయగా, ఈ మేరకు కేంద్రం రిప్లై ఇచ్చినట్టు తెలిసింది.

**పోలవరంపై మహారాష్ట్ర అభ్యంతరం..**

ఏపీ చేపట్టిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టును వరద జలాల ఆధారంగా కడుతున్నట్టు ఏపీ చెబుతున్నదని.. అయితే, ఆ వరద జలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోగా మిగిలిన జలాలనే మళ్లిస్తారా లేదా అన్నది క్లారిటీ లేదని పేర్కొంది. ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు దీని వల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. గోదావరి జలాలను కృష్ణా బేసిన్?మీదుగా పెన్నా బేసిన్‌కు తరలిస్తున్నారు కాబట్టి.. బచావత్?ట్రిబ్యునల్?అవార్డు ప్రకారం ఆ తరలించే జలాల్లో తమకూ వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్?పీఎఫ్ఆర్‌పై తాజాగా సెంట్రల్?వాటర్?కమిషన్?(సీడబ్ల్యూసీ)కు మహారాష్ట్ర తన అభ్యంతరాలను తెలియజేసింది. పీఎఫ్ఆర్‌లో పేర్కొన్న అంశాలపై ఎగువ రాష్ట్రాలు క్రాస్?ఎగ్జామినేషన్?చేసే అవకాశం ఇవ్వాలని కోరింది. 1978 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న 80 టీఎంసీల జలాల్లో కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలు, కర్నాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీల చొప్పున వాటాను కేటాయించిందని గుర్తు చేసింది.

ప్రస్తుతం ఏపీ పోలవరం ద్వారా ఇప్పటికే 80 టీఎంసీలను మళ్లిస్తున్నదని, పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు మరో 243 టీఎంసీలను మొత్తంగా 323 టీఎంసీలను కృష్ణాకు మళ్లించనుందని పేర్కొంది. కాబట్టి బచావత్? ట్రిబ్యునల్ అవార్డు గతంలో నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం ఆ మళ్లించే జలాల్లోనూ తమకు వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కేంద్రం పీబీ లింక్ ప్రాజెక్టుకు అనుమతిస్తే అవార్డు ప్రకారం తమ వాటా వినియోగించుకుంటామని ఆ లేఖలో స్పష్టం చేసింది. ఇందులో పొరుగు రాష్ట్రాలతో సంప్రదించాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించినట్టయితే.. వాటి డీపీఆర్‌ల తయారీకి మార్గదర్శకాలు ఉంటే పంపించాలని, తాము కూడా వరద ఆధారిత ప్రాజెక్టుల డీపీఆర్‌లను పంపుతామని మహారాష్ట్ర తెలిపింది. తమ రాష్ట్రంలోనూ విదర్భ తదితర కరువు పీడిత ప్రాంతాలున్నాయని ఆ లేఖలో గుర్తుచేసింది.

# భారత్ మా ప్రియ మిత్రదేశం.. పాకిస్థాన్ కు అఫ్గాన్ స్ట్రాంగ్ వార్నింగ్..

మొదటి పేజీ తరువాయి
తమ దేశ భూభాగం ఉపయోగించి ఏ దేశం పైనా దాడికి పాల్పడేందుకు అఫ్గానిస్థాన్ సహించేది లేదని తెలిపారు. టీటీపీ లక్ష్యంగా కాబుల్ లో పాకిస్థాన్ ఇటీవల చేపట్టిన దాడుల అనంతరం అఫ్గానిస్థాన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేశ రాజధాని దిల్లీ లో అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీతో భారత విదేశాంగ మంత్రి జై శంకర్ భేటీ అయ్యారు. అనంతరం ముత్తాఖీ ప్రసంగించారు. అఫ్గాన్ లో అమెరికా బలగాలు మోహరించిన సమయంలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నామని తెలిపారు. కానీ భారత్ కు వ్యతిరేకంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదన్నారు. భారత్ తో ఎప్పుడూ సత్సంబంధాలను ఏర్పరచుకున్నామని వివరించారు. తమ భూ భాగం నుంచి ఇతర దేశాల పై దాడులు నిర్వహించేందుకు ఏ దేశానికి కూడా అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఇది ఛాలెంజ్ గా తీసుకున్నామని వివరించారు. ఇటీవల అఫ్గానిస్థాన్ లో భూకంపం వచ్చినప్పుడు భారత్ అందించిన మానవతాసాయానికి ఆ దేశ విదేశాంగ మంత్రి ముత్తాఖీ కృతజ్ఞతలు తెలిపారు. అఫ్గాన్ ఆపదలో ఉన్నప్పుడు స్పందించిన తొలి దేశం భారత్ అని అన్నారు. భారత్ ను తమ క్లోజ్ ఫ్రెండ్ గా భావిస్తున్నామని.. ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతున్నామని వివరించారు. ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో భారత్- అఫ్గానిస్థాన్ ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. భారత విదేశాంగ మంత్రి జై శంకర్ మాట్లాడుతూ అఫ్గాన్ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. అఫ్గానిస్థాన్ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, సరిహద్దులో సమగ్రత లాంటి అంశాల్లో భారత్ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రాంతీయ సుస్థిరత కోసం ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు అవసరం అని జై శంకర్ స్పష్టం చేశారు. కాబుల్ లో భారత ఎంబసీని రీ- ఓపెన్ చేయనున్నట్లు తెలిపారు.

## పోలీసుల పై రెచ్చిపోయిన పేర్ని నాని

మొదటి పేజీ తరువాయి
పాల్గొన్నారని పేర్ని నానితో సహా 400 మందికి 41ఏ నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే పోలీసుల నోటీసులకు సమాధానం ఇవ్వొద్దని వైసీపీ గ్రూపులో నగర అధ్యక్షులు మేకల సుబ్బన్న మెసేజ్ చేశారు. ఈ క్రమంలో కేసు విచారణలో భాగంగా సుబ్బన్నను స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు పోలీసులు. విషయం తెలుసుకున్న పేర్ని నాని కార్యకర్తలతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని హంగామా చేశారు. ఆర్ పేట సీఐతో మాజీ మంత్రి వాగ్వివాదానికి దిగారు. ఒకానొక సందర్భంలో పోలీసులతో అత్యంత దురుసుగా ప్రవర్తించారు. మచిలీపట్నం పోలీసుల పై మాజీమంత్రి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చట్టాలను పక్కన పెట్టి అధికార పార్టీ నేతలకు తొత్తుల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది పోలీస్ అధికారుల తీరు పట్ల కానిస్టేబుళ్లు నలిగిపోతున్నారని అన్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు మేకల సుబ్బన్న అక్రమ అరెస్ట్ ను పేర్నినాని ఖండించారు. అక్రమ అరెస్ట్ పై పోలీసులను నిలదీశారు మాజీమంత్రి. వైసీపీ నేతల పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 41ఎ నోటీసులు ఇచ్చే క్రమంలో వైసీపీ కార్యకర్తలను భయపెడుతున్నారని ఆరోపించారు. పోలీసుల తప్పుడు కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని పేర్నినాని స్పష్టం చేశారు. స్టేషన్ లో పేర్ని నాని చర్యలతో విస్తుపోయిన పోలీసులు, అతడిని స్టేషన్ నుండి వెళ్లిపోవాల్సిందిగా కోరారు. స్టేషన్ లో పేర్ని నాని ప్రవర్తనతో విస్తుపోయిన పోలీసులు అతడిని స్టేషన్ నుండి వెళ్లిపోవాల్సిందిగా కోరారు.

## ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

మొదటి పేజీ తరువాయి
(సుమారు రూ. 13,300 కోట్లు) నిధులను సమీకరించాయి. ఈ విషయాన్ని ప్రముఖ ప్రైవేట్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ 'ట్రాక్సన్' శుక్రవారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది. నివేదిక ప్రకారం, ఈ ఏడాది తొలి దశ (ఎర్లీ-స్టేజ్) స్టార్టప్‌లకు నిధులు పెరగడం విశేషం. 2024లో ఇదే సమయానికి 555 మిలియన్ డాలర్లుగా ఉన్న పెట్టుబడులు, ఈ ఏడాది 598 మిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇది వర్ధమాన కంపెనీలపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోంది. అయితే, చివరి దశ (లేట్-స్టేజ్) స్టార్టప్‌ల నిధులు మాత్రం 1.2 బిలియన్ డాలర్ల నుంచి 863 మిలియన్ డాలర్లకు తగ్గాయి. సీడ్-స్టేజ్ ఫండింగ్ కూడా 129 మిలియన్ డాలర్లకు తగ్గింది.ఈ కాలంలో రెండు అతిపెద్ద ఫండింగ్ రౌండ్లు జరిగాయి. గ్రో (%+తీశీఇ%) సంస్థ సిరీస్ %ఖీ% రౌండ్‌లో 202 మిలియన్ డాలర్లు, వీవర్ సర్వీసెస్ 170 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయి. ఇదే సమయంలో మొత్తం 23 కంపెనీల టేకోవర్లు జరిగాయి. వీటిలో రిజల్టిక్స్‌ను డిజినెక్స్ సంస్థ 2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం అతిపెద్ద ఒప్పందంగా నిలిచింది. అంతేకాకుండా, శేషాసాయి అనే సంస్థ ఐపీవోకి రాగా, కొత్తగా రెండు యూనికార్న్‌లు కూడా ఆవిర్భవించాయి.

దేశంలో ఫిన్‌టెక్ పెట్టుబడులకు కర్ణాటక రాజధాని బెంగళూరు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. మొత్తం నిధులలో 52 శాతం వాటాతో బెంగళూరు అగ్రస్థానంలో ఉండగా, 22 శాతం వాటాతో ముంబై రెండో స్థానంలో నిలిచింది.ఈ నివేదికపై ట్రాక్సన్ సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ మాట్లాడుతూ, "నిధుల సమీకరణలో కొంత మందగమనం ఉన్నప్పటికీ భారత ఫిన్‌టెక్ రంగం ఎంతో పటిష్టంగా ఉంది. తొలి దశ స్టార్టప్‌లపై పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గలేదనడానికి కొత్త యూనికార్న్‌ల ఆవిర్భావమే నిదర్శనం," అని తెలిపారు. "బెంగళూరు, ముంబై వంటి నగరాలు ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం భారత స్టార్టప్ వ్యవస్థ పరిణతికి సంకేతం. భవిష్యత్తులో ఈ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు మరింత పెరిగి, దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు పెరుగుతాయని ఆశిస్తున్నాము," అని ఆమె వివరించారు.

# భారతదేశానికి విటో అధికారం నరేంద్ర మోడీ హయాంలో సాధించడం గొప్ప విషయం.

**కొప్పుల యాదిరెడ్డి బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి.**



**సీకే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు అక్టోబరు 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెళ్లి గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాలుగా భారతీయులు ఎదురుచూస్తున్న.
వీటో అధికారం నరేంద్ర మోడీ హయాంలో సాధించడం గొప్ప విషయం అని ఇదిభారతీయులు గమనించాలిఅని.

వీటో అధికారం అంటే ఒక నిర్ణయాన్ని చట్టాన్ని లేదా శాసనాన్ని అధికారికంగా నిరోధించే లేదా తిరస్కరించే ప్రత్యేక అధికారం.

ఈ అధికారాన్ని కలిగి ఉన్న వ్యక్తి లేదా సంస్థ ఇతర వ్యక్తులు లేదా సంస్థలు తీసుకున్న ఒక నిర్ణయాన్ని చట్టంగా మారకుండా ఆపగలదు.

లాటింగ్ భాషలో వీటో అంటే నేను నిషేధిస్తాను అని అర్థం.

వీటో అధికారం ఎలా పనిచేస్తుంది అంటే.

నిరోధించే హక్కు ఒక ప్రతిపాదన బిల్లు వంటిది ఆమోదం పొందకుండా నిరోధించడానికి ఈ హక్కును ఉపయోగిస్తారు.

శాసన సభ పై నియంత్రణ. ప్రభుత్వములోని కార్యనిర్వహక శాఖ అధ్యక్షుడు లేదా గవర్నర్ వంటి వారు శాసనసభ ఆమోదించిన బిల్లులను తిరస్కరించడానికి ఈ అధికారాన్ని ఉపయోగిస్తారు. వీటోను అధిగమించడం. కొన్ని సందర్భాలలో శాసనసభ ఒక బిల్లుపై వీటోను ఓవరైడు చేయవచ్చు. అంటే అధిగమించవచ్చు. దీనికి సాధారణంగా రెండు వంతుల సభ్యుల మద్దతు అవసరం.

వీటో అధికారం భారతీయుల చిరకాల కోరిక. ఇదిసాధించి పెట్టినా. భారత ప్రధాని నరేంద్ర మోడీకి శిరసా వంచి ధన్యవాదాలు చేస్తున్నాను అని మాట్లాడినారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొరటికల్ లో బంద్ విజయవంతం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు(ఎం) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా బీసీ సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొరటికల్ గ్రామంలో బీసీ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన బంధు విజయవంతమైంది. విద్యా సంస్థలతోపాటు వ్యాపార కేంద్రాలు మూసివేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని,
బీసీల రాజకీయ రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా బీసీలు రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాన్ని ఏర్పాటు చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఉదయకుమార్, బీసీ సంఘం మండల నాయకులు లగ్గాల నరహరి, బీసి సంఘం మండల నాయకులు రాగటి సురేష్ , బిసి మండల నాయకులు రాగటి స్వామి, నాగుల నరేష్, కోల గణేష్,బొంత విఘ్నేష్, సొప్పరి సాయి , తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది.

● **ఆకోజు సునీల్ కుమార్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 10,** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెలువరించిన తీర్పుపై స్పందించిన భద్రాచలం మండలం బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ "బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది. తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, నిన్న కావాలనే హైకోర్టులో విచారణను ఇవాల్టికి వాయిదా వేయించి%ొ% ఇవాళ కోర్టు నుండి స్టే తెచ్చుకుంది అనేది స్పష్టమైంది. ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది." అలాగే, ఆయన మరింతగా పేర్కొంటూ "కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో విఫలమైంది. ఈరోజు హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైంది" అన్నారు.

అసెంబ్లీలో బారాస శాసనసభ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఒకసారి రాజ్యాంగబద్ధంగా అని మరొకసారి పార్టీ పరంగా అని మరొకసారి జీవో ద్వారా అని రకరకాలుగా మంత్రులు మాట్లాడుతున్నారని అన్నారు
బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆకోజు సునీల్ కుమార్ స్పష్టం చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో చట్టం చేయాలి....




**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో
గవర్నర్ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించకుండా బీసీ బిల్లుపై వెంటనే సంతకం చేయాలి...

రాస్తారోకో సందర్భంగా బీసీ సంఘాలు,పలు రాజకీయ పార్టీల డిమాండ్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం వెనక బిజెపి, ఆర్ఎస్ఎస్ ల కుట్ర దాగి ఉందని వెంటనే పార్లమెంట్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండలో బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మరియు సిపిఎం,సిపిఐ, బీఎస్పీ, టిడిపి పార్టీలు మద్దతుగా పాల్గొన్నాయి

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చి అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంటు మరియు గవర్నర్ ఆమోదానికి పంపించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా వ్యవహరిస్తున్న గవర్నర్ బిల్లుపై సంతకం చేయకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా అడ్డుకోవడం జరిగిందని ఈ విషయాన్ని మొత్తం సమాజం అర్థం చేసుకోవాలన్నారు ఒకవైపు బిజెపి అసెంబ్లీలో బీసీల బిల్లుకు మద్దతునిస్తూనే మరోవైపున ఆర్ఎస్ఎస్ కనుసనల్లో కొనసాగుతున్న కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వం బిసి బిల్లుకు ఆమోదం లభించకుండా పార్లమెంట్లో చట్టం చేయకుండా కుట్రపూర్తంగా వ్యవహరిస్తుందన్నారు బిజెపి ద్వంద వైఖరిని బీసీ ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఇద్దరు తెలంగాణ బిజెపి ఎంపీలతో పాటు మొత్తం ఎనిమిది మంది ఎంపీలు బీసీ 42 శాతం బిల్లుపై పార్లమెంట్లో కనీసం మాట్లాడకుండా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు కేంద్ర ప్రభుత్వంపై బిజెపి ఎంపీలు కాంగ్రెస్ 8 మంది ఎంపీలతో కలిసి పార్లమెంట్లో ఆందోళన చేయాలని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీ బిల్లుకు ఆమోదం తీసుకొచ్చే చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు

ఈ పోరాటాన్ని గ్రామ గ్రామాన విస్తరింప చేయాలని బీసీ ప్రజలందరినీ ఐక్యం చేసి 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం మరో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, బిఎస్.పి జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల అధ్యక్షులు గంగాపురం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,మండల నాయకులు చెరుకు శివయ్య, చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, పల్లెర్ల రామచందర్, సలిగంజి బిక్షపతి,మాల మహానాడు సంఘం జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి,బత్తిని రవీందర్,పలు బీసీ సంఘాల నాయకులు బత్తిని లింగయ్య,కొండూరు భాస్కర్,కాసుల పెద్దులు,బొడిగె బ్రహ్మయ్య, లింగస్వామి,బత్తిని నగేష్, గంగాపురం బుచ్చిబాబు, గర్దాసు మనోహర్, సుద్దాల సాయికుమార్,కొండూరు సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం- ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం..




● **అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి.**
● **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 10,** ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.
సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు.

అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు.
ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఏపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), అక్టోబర్ 10,** శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కె హెచ్ ఆర్ ఫౌండేషన్ తరుపున మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
యాదాద్రి భువనగిరి:- జిల్లా ఆత్మకూరు (యం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో10/09/2025 రోజున ఉదయం 6.00 గంటలకు సుంకరి అంతమ్మ,అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000? రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ %ఢ% గ్రామ శాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య ,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, అల్లంశెట్టి పరశురాములు, కొత్తపల్లి నరసయ్య, సుంకరి అంజయ్య, ,సుబ్బురు కనకయ్య, సుంకరి పరుశురాములు,సుంకరి పరుశు రాములు, ఏనుగు వెంకట్ రెడ్డి, ఆకుల వెంకయ్య, ముత్తినేని సత్యనారాయణ, లక్కర్సు శంకరయ్య, బూడిద నరసింహ,కొత్తపెల్లి యాదగిరి, కొత్తపెల్లి కృష్ణమూర్తి, కొత్తపెల్లి సత్తయ్య,లక్కర్స్ సత్యనారాయణ, సుంకర రామచంద్రు, కొత్తపెల్లి మల్లయ్య, కొత్తపెల్లి కృష్ణమూర్తి, గజ్జెలి శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే క్వార్టర్స్ లో రైల్వే ఉద్యోగి ఎస్కే ఖాదర్ బాబు అనుమాన స్పద మృతి



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి**
బోనకల్లో ఎస్కే ఖాదర్ బాబు
రైల్వే ఉద్యోగి అనుమానాస్పద స్థితిలో మృతి
..గత 2 రోజులుగా దుర్వాసన రావడంతో స్థానికులు పరిశీలించగా, ఆయన మృతదేహం పురుగులు పట్టి కనిపించింది. వెంటనే సమాచారం అందుకున్న ఎస్ఐ పొదిలి వెంకన్న సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నార..పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# దక్షిణ అయోధ్యకు "నూతన" శోభ.



- భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి.
- ఆలయ విస్తరణ,ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి.
- టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మం లో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం,సోమవారం స్థల పరిశీలన, త్వరలో పనులు ప్రారంభం.
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తో మంత్రి"తుమ్మల" సమీక్ష.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 10:**
దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్ర స్వామి ఆలయానికి నూతన శోభ సంతరించు కొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనుల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయం లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు.

ఆయన మాటల్లో ఇలా....

**మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం...**
"ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

**ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....**
ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....**
భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....**
ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...**
రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు.
ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.
ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం
తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు.
ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

## మత విద్వేషంలో బాగమే సిజెఐ గవాయ్ పై దాడి

- స్పష్టం చేసిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎం.డి.పాషామియా
- మహ్మద్ శోహెల్ అధ్యక్షతన జరిగిన ఖండన కార్యక్రమం




**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై 2025, అక్టోబర్-6, సోమవారం రోజున 71 సంవత్సరాల సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిశోర్ అనే వ్యక్తి జరిపిన అవమానకరమైన దాడిని జవహర్ నగర్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహ్మద్ పాషామియా తీవ్రంగా ఖండించారు. మత విద్వేషంలో బాగంగా జరిగిన ఇలాంటి దుర్మార్గమైన, అప్రజాస్వామిక మతతత్వ వాదుల దాడులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉందని శుక్రవారం రోజు నిర్వహించిన ముస్లిం కమిటీ సమావేశంలో పాషామియా విజ్ఞప్తి చేశారు. అక్టోబరు-9 న మేడ్చల్, కాప్ర, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల చెన్నాపూర్-దేవేందర్ నగర్ లో రాకేష్ కిశోర్ తన కాలి బూటును తీసి సిజెఐ గవాయ్ పై విసిరివేయడాన్ని నిరసిస్తూ ముస్లిం కమిటీ సభ్యుడు మహ్మద్ శోహెల్ అధ్యక్షతన ఖండన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూనేత షేక్ షావలి, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ హాజరై, దేశ అత్యున్నత రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ప్రకటించారు. ఖజురహో విష్ణు విగ్రహం కేసుకు సంభందించిన విషయంలో న్యాయ మూర్తిపై షూ విసరడం అంటేనే? భారత రాజ్యాంగంపై సనాతన ధర్మం పేరిట మనువాద ఉన్మాద చర్యను ఉగ్రవాదులు జరిపే చర్యలు కంటే చాల ప్రమాద కరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుల, మతోన్మాదులైన రాకేష్ కిశోర్ లాంటి మూర్ఖులను కఠినంగా శిక్షించేలా తగిన చర్యలు చేపట్టాలని బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈపై కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సైయద్, సైయద్ మూబషీర్(అబ్బు), ఏండి గౌస్, సలాఉద్దీన్, మోహిద్, జమాల్, అబ్జల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బీసీ వర్గాలను నమ్మించి మోసగించిన ప్రభుత్వం.

- ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, అక్టోబర్ 10,**"బీసీ లను నమ్మబలికి ఓట్లు సేకరించడమే తప్పు, ఆ వర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని శుక్రవారం స్పష్టమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో గొప్పగా ప్రచారం చేసిన కామారెడ్డి డిక్లరేషన్ రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీసీ లను మళ్ళీ మోసం చేయాలనే ఉద్దేశంతో చట్టబద్ధత లేని జీఓ నంబర్ 9 ను తెచ్చారు," అన్నారు.
"కోర్టు విచారణ సమీపిస్తున్న సంగతి తెలిసీ, ప్రభుత్వం హడావుడిగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి హడావుడి చేస్తోంది. రాజ్యాంగం, చట్టం పట్ల కనీస అవగాహన లేని ఈ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధి చెప్పే సమయం దగ్గరపడింది. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధమైన బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలి. లేకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ బిడ్డలే తగిన పాఠం చెబుతారు," అని హెచ్చరించారు.

## సుప్రీం కోర్టు న్యాయ మూర్తిపై దాడికి నిరసనగా 13 వ తేదిన ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 10.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
సీజెపై దాడి అంటే భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నాం- ప్రజలందరూ ప్రజా స్వామిక వాదులందరు ముక్త కంఠం తోనిరసన ల్లో తరలాలి
ముఖ్య అతిథి ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం లోని మహనీయ డా,,బాబు జగ్జీవన్ రామ్ భవన్ లోఎమ్మార్పియస్ అనుబంధ సంఘాల యాదాద్రి భువనగిరి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ జిల్లా స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్ పై జరిగిన దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని సనాతన ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన రీతిలో సీజె పై పాదరక్ష విసరడం సభ్య సమాజం తలదించుకునే అంశం అని సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టెందుకు భారత సమాజం సిద్ధం కావాలని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 13 %వీ=ూా% అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు కావునా యాదాద్రి భువనగిరి జిల్లా లోని ప్రజా స్వామిక వాదులు పెద్దఎత్తున తరలి రావాలని అన్నారు.
17 న అన్ని మండలల్లో ఛలో తహసీల్దార్ కార్యాలయాల కార్యక్రమం 22 న ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. %వీ=ూా% జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో
- %వీ=ూా% జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ
- %మీ=ూ% జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ
- దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య,
- %మీ=ూ% జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ
- %వీ=ూా% రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ
- %వీ=ూా% నాయకులు బండారి శివశంకర్ మాదిగ,సోలిపేట రామస్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, కందుల నర్సింగ్ రావ్ మాదిగ,పుల్లూరి రవి మాదిగ, గట్టు రాములు మాదిగ, జాలపు సిద్దా రెడ్డి, సూరారం రాజు మాదిగ, బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, బాలేంల నరేష్ మాదిగ, నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

సామాజిక ఉద్యమ నమస్సులతో..- దుబ్బ రామకృష్ణ మాదిగ, %వీతీజూం%- జిల్లా అధ్యక్షులు-
యాదాద్రి భువనగిరి జిల్లా
%ఎంజూ% జిల్లా అధ్యక్షులు చంద్ర స్వామి మాదిగ పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఆర్థిక నిర్వహణ మరియు ఆర్థిక అవగాహనపై ఆన్లైన్ సదస్సు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 10,**నిర్వహణ%ౌ% స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఆర్థిక నిర్వహణ మరియు ఆర్థిక అవగాహన అనే అంశం పైన వెబినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సెక్యూరిటీ మరియు బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రతినిధి మరియు ఫైనాన్షియల్ లిటరసీ సెషన్ నిపుణులైన ప్రకాశ్ రోనూర్ మాట్లాడుతూ%ౌ%. వ్యక్తి ఆర్థిక జీవితంలో అవగాహన తో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన మూలాధారాలు ఆరు స్తంభాలాంటివని అవి ఆదాయం,ఖర్చులు, పొదుపు,మదుపు, ఋణ నిర్వహణ,ఆర్థిక రక్షణ ఇవి చాలా ముఖ్యమైనవి. అదేవిధంగా డబ్బును ఖర్చు పెట్టేటప్పుడు అవసరాలు,కోరికలు,ఆశలు, ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఆదాయాన్ని ఖర్చు చేయాలని మరియు
డబ్బు నిర్వహణకు ఒక సరళమైన బడ్జెట్ నియమం గురించి తెలియజేస్తూ ఆదాయంలో 50% %-% అవసరాలకు 30% %-% కోరికలకు 20% %-% పొదుపు మరియు పెట్టుబడులకు వినియోగించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి పారెల్లి శ్రీనివాస్ అధ్యాపకులు కోటగిరి రాంబాబు, రమేష్, కరీమా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ముఖ్య అతిథులుగా తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ పాల్గొని....
మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై,
టీ జె యు బలోపేతం చేసేందుకు సలహాలు సూచనలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాజా ఫసియోద్దీన్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న మరియు జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖదీర్ మహమ్మద్ రహమాన్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి



కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ మిస్కెన్ పటేల్.

**అక్టోబర్ 10 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గం, నిజాంపేట్ మండల్, మునీగేపల్లి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలి.కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయి.
బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నది. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కేంద్రంలో అధికారంలో బిజెపి ఉండడం వల్లనే ఈ రోజు ఇలా జరిగింది

## బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు.

- ఎమ్మెల్యే సమక్షంలో.
- గ్రామ శాఖ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 10.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల జాలుకాలువ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట్ల యాదగిరి, బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ ఆలకుంట్ల నరసింహ, ఆలకుంట్ల మహేష్, మరియు రాపోలు కృష్ణ ,రాపోలు శేఖర్, వీరు భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మరియు మాజీ ఎంపీపీ నూతిరమేష్ రాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు మామిడి నరేందర్ రెడ్డి, జాలుకల్వ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల నరేందర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు శారాజ కిష్టయ్య ,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ పాషా , కళ్లెం యాదగిరి ,మద్దెల రాజకుమార్, మద్దెల కుమార్ ,గడిగ వెంకటేష్ ,బొడ్డు ధనంజయ, షేక్ నజీర్ రాపోలు, అశోక్ బొడ్డు వంశీ ,పల్లప్ శంకర్ ,వీరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి కాంగ్రెస్ పార్టీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించడం జరిగింది.

## శాలివాహన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి జన్మదిన వేడుకలు



సికె న్యూస్ ప్రతినిధి:నేడు ఖమ్మం నగరంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ గౌరవ నీడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి జన్మదిన వేడుకలు. ముఖ్యఅతిథిగా హాజరైన టెక్ సిటి చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలివాహన ముద్దుబిడ్డ నిత్యం కులస్తుల శ్రేయస్సు కొరకు ఐకమత్యం కొరకు తపించే కృషివలుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ శ్రీ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి జన్మదిన వేడుకలను ఖమ్మం నగరంలో శాలివాహన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భవిష్యత్తులో కులస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని నిడిగొండ నరేష్ ప్రజాపతి గారిని భగవంతుడు నిండు నూరేళ్ళు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డేర్ విద్యాసంస్థల అధినేత దరిపల్లి కిరణ్ శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ అధ్యక్షులు తెగుళ్ల వెంకటరమణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకట్ సంయుక్త కార్యదర్శి గుమ్మడిల్లి సైదారావు మీడియా విభాగం శాతరాజు పల్లి చందు ట్రస్టు గౌరవాధ్యక్షులు నాంపల్లి పాపారావు పొరల కృష్ణ వరికొల్లు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అక్టోబర్ 15 లోపు టీచింగ్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి... జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు ఆసక్తి గల వారు అక్టోబర్ 15 లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సత్తుపల్లి బాయ్స్ నందు జనరల్ టిజిటి ఇంగ్లీష్, నేలకొండపల్లి బాయ్స్ నందు జనరల్ జెఎల్ మ్యాథ్స్, స్త్రీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం బాలికల జూనియర్ కళాశాల నందు మ్యాథ్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ పోస్ట్ లు, వైరా గర్ల్స్ నందు పిజిటి ఇంగ్లీష్, ఖమ్మం గర్ల్స్ నందు ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉందని అన్నారు.జె.ఎల్, పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పీజీ 50 శాతం మార్కులతో పాటు బీ.ఇడీలో 50 శాతం మార్కులు, టి.జి.టి. పోస్టులకు సంబంధిత సబ్జెక్టు గ్రాడ్యుయేషన్, బీ.ఇడి లో 50 శాతం మార్కులతో టెట్ తప్పనిసరి అని, బోధన అనుభవం 3 సంవత్సరాలు

ఉండాలని, అభ్యర్థులు ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు. అభ్యర్థుల తమ పూర్తి బయోడేటా విద్యార్హతల సర్టిఫికెట్ ఫోటో కాపీలు, ఇతర పత్రాలతో సంబంధిత మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 15 సాయంత్రం 4.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని, షాట్ లిస్ట్ అయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. నియామకాలు పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తాత్కాలికంగా ఉంటాయని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రీస్ లో ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలి.... జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో 1000 విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా ఉపాధి అధికారి కే. శ్రీరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా గ్రీస్ లో హోటల్ మేనేజ్మెంట్ డిప్లొమా/డిగ్రీ కలిగిన వారికి, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధృవీకరణ పొందిన అభ్యర్థులకు హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు వేతనం 92 వేల నుంచి లక్షా 22 వేల రూపాయల వరకు అందుతుందని, గ్రీకు భాషలో పరిజ్ఞానం అవసరం లేదని, ఆంగ్ల భాష పరిజ్ఞానం తప్పనిసరి అని, ఉద్యోగదారునికి ఉచిత వసతి, భోజనం, భీమా కల్పించునున్నట్లు అదనపు పని గంటలకు ప్రతి గంటకు 20 శాతం అదనపు వేతనం అందించబడుతుందని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు, రెజ్యూమ్ లను %శీఎషశీఏ.తీవంబఎవఏస్త్రమ్ఖఅశ్రీ.ఎశీఏ% కు మేయిల్ చేయాలని మరిన్ని వివరాలకు 9440052081, 9440051452 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గుర్తి తెలియని వ్యక్తి, మృతి




అక్టోబర్ 10 (సీ కే న్యూస్) చేగుంట / చేగుంట మండలం బోనాల గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి పడిపోవడంతో శుక్రవారం తేదీ 10.10.2025 నాడు ఉదయం 08, గంటల సమయంలో బోనాల గ్రామంలో గల పెట్రోల్ పంపు సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి కిందపడి చనిపోయి ఉన్నాడని, బోనాల గ్రామ ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన అక్కడికి పోలీసులు చేరుకొని హ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినచో చేగుంట పోలీస్ స్టేషన్ %బా×% చైతన్య కుమార్ రెడ్డి కి సమాచారం ఇవ్వగలరు ఫోన్ నెంబర్ 8712657936, 8712657893

చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట పిఎస్

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ...




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదు
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు
- ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి
- వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు.టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ–హబ్ పని చేయాలని అన్నారు.పి.హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి...




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సోమవారం నుంచి 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్
- నగర వ్యాప్తంగా రోడ్లను పూర్తిగా శుభ్రం చేయాలి
- 100 శాతం డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి
- ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ
- 15 రోజులలో ప్రధాన రహదారులపై గుంతలను తొలగించాలి
- పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

శుక్రవారం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణపై మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టేందుకు సోమవారం (అక్టోబర్ 13) నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ 10 రోజుల పాటు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయాలని, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జవాన్ నుంచి సహాయ కమీషనర్ వరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని, ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు లేబర్, ఎక్విప్మెంట్ అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. జవాన్ వారీగా రోజుకు ఏ ప్రాంతంలో ఎన్ని కిలోమీటర్ల రోడ్లు శుభ్రం చేస్తున్నారు తెలియజేసేలా ప్రొఫార్మా తయారు చేయాలని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ సందర్భంగా శానిటేషన్ జవాన్, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు జవాన్ తన పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు ఉదయం సకాలంలో రిపోర్ట్ చేసేలా చూడాలని, అందరికంటే ముందే జవాన్ వచ్చి ఫీల్డ్ లో ఉండాలని, వార్డు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ పూడిక తీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో ఉన్న ఖాళీ స్థలాలను 100 శాతం శుభ్రం చేయాలని, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ ఇసుక, కంకర వంటి నిర్మాణ పదార్థాలు ఉండటానికి వీలు లేదని అన్నారు. నగరంలో ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లను నీటితో కడిగి శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో హోటల్స్, వ్యాపార, వాణిజ్య సంస్థలు బయట ఎక్కడైనా చెత్త వేసినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ద్వారా వచ్చిన మార్పు స్పష్టంగా తెలియజేసేలా రికార్డు మెయింటెయిన్ చేయాలని అన్నారు. ప్రతి చోట శుభ్రం చేయడానికి ముందు, తర్వాత పరిస్థితులను వివరించేలా ఫోటోలు తీయాలని అన్నారు. 10 రోజులకు సంబంధించి జవాన్ కు కార్యాచరణ అందించాలని అన్నారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక అనారోగ్య వ్యక్తులపై ఉదారత స్వభావం కలిగి ఉండాలి.

ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్ )అక్టోబర్ 10 , స్థానిక మిషన్ స్కూల్ వద్ద గిరిజన బాలికల వసతి గృహం నందు అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయచైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మానసిక రోగులపట్ల ఉదారత స్వభావం కలిగి ఉండాలని, సేవా భావంతో కలిగి ఉండాలని, సంఘంలో గాని, కుటుంబంలో గానీ, విద్యార్థిని విద్యార్థుల్లో గాని, ఇలాంటి వ్యక్తులు ఉన్నట్లయితే వారికి సాయం అందించాలని, ఇలాంటి వ్యక్తులు మీకు కనబడునట్లయితే వీలైతే సహాయం అందించాలన్నారు, లేదా వారి సంరక్షణ కొరకు టోల్ ఫ్రీ నెంబర్(14416) ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే సంబంధించిన అధికారులు వచ్చి వారిని సంరక్షణ కేంద్రానికి తీసుకువెళ్లి వారి యొక్క బాగోగులు చూసుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా విద్యార్థిని ,విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా శారీరక వ్యాయామాలు, క్రీడా కార్యక్రమాలు అలవర్చుకోవాలని,మానసికంగా దృఢంగా ఉంటారని విద్యార్థినులకు గేమ్స్ కిట్ ని అందజేసి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్ ,హాస్టల్ వార్డెన్ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలను ప్రారంభించిన యం.పి రామసహాయం రఘురామరెడ్డి




సీ కె న్యూస్ :ఈరోజు ఖమ్మం: జిల్లా కేంద్రంలో గల సర్దార్ పటేల్ స్టేడియం నందు 1వ బాలసాని సన్యాసయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలను ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలను సమన్వయంతో ఆడాలని క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజమని ఓటమి ద్వారానే గెలుపునకు నాంది పలుకుతుందని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లా సత్తా చాటాలని క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన తండ్రి బాలసాని సన్యాసయ్య పేరు మీద రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలు నిర్వహించడం చాలా ఆనందదాయకమని తన కుమారుడు విజయ్ అధ్యక్షులుగా ఈ పోటీలు నిర్వహించడం తనకు సంతృప్తి ఇవ్వడమే కాకుండా క్రీడాకారుల్లోని ఉత్తేజాన్ని నింపుతుందని ఇందుకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. బాలసాని విజయ్ మాట్లాడుతూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న మనము ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రీడలో పాల్గొంటున్న మన జిల్లా నుంచి ఏదో ఒకటి చేయాలని ఆలోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్దల సహకారంతో సర్దార్ పటేల్ స్టేడియంలో కొత్త ఇండోర్ స్టేడియం ను ప్రారంభించుకున్నట్లు బాలసాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియం ఖమ్మం క్రీడాకారులకు క్రీడల్లో ఎదిగేందుకు తోడ్పాటుని ఇచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు టేబుల్ టెన్నిస్ క్రీడల్లో పాల్గొనేందుకు క్రీడాకారులకు అవకాశాలు మెండుగా ఉన్నందున ఏదో ఒకటి అందించాలనే ఉద్దేశంతోనే ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు రాష్ట్రప్రభుత్వ నిధులద్వారా కొత్త ఇండోర్ స్టేడియం ప్రారంభించినట్లు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు విజయ్ తెలిపారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాల నుంచి టేబుల్ టెన్నిస్ క్రీడలలో రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఆడిందుకు శిక్షణ ఇచ్చిన కోచ్ వి వి సాంబమూర్తి శ్రమ ఎంతో ఉందని కోచ్ గా బద్ధతతో పనిచేస్తూ క్రీడాకారులకు శిక్షణ ఇస్తూ క్రీడల్లో ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తూ ఉత్తమ కోచ్ గా రాష్ట్ర అసోసియేషన్ అభినందించింది. ఈ కార్యక్రమానికి నంబూరు సునీల్ కుమార్ డిఎస్ఓ, పి నాగేందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ %ుర్ఖు%, శ్రీ రవి మారుతి, డాక్టర్ జీవీ ప్రవీణ్, డాక్టర్ శశి కుమార్,శ్రీ కొండ శ్రీధర్ రావు, డాక్టర్ కృష్ణ సుమంత్, డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, శ్రీ పుట్ట శంకరయ్య, శ్రీ కటికల క్రిస్టఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బంజార జాతి మనోభావాలను దెబ్బతీస్తే ఏవరిని సహించేది లేదు



డా.రాజ్ కుమార్ జాదవ్, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు.

**సి కె న్యూస్ ప్రతినిధి:** బంజారా, లంబాడీలను కించపరుస్తూ యావత్ జాతిని అవమానించేలా వరుస వాఖ్యలు చేస్తూన్న తుడుందెబ్బ నాయకులు డా.మైపతి అరుణ్ కుమారూ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డి జి పి శివధర్ రేడ్డి ఐ పి యస్ ని కలిసిన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ కుమార్ జాదవ్ మరియు రాష్ట్ర ముఖ్య నాయకులు..

తెలంగాణ రాష్ట్ర డి జి పి శివధర్ రెడ్డి కిలంబాడీల (బంజార) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ది "డా.రాజ్ కుమార్ జాదవ్" ఆధ్వర్యంలో లంబాడ/బంజార సంఘాల నాయకులు కలిసి సూప్రీం కోర్టు పరిదిలో ఉన్న లంబాడీల రిజర్వేషన్ అంశాన్ని తప్పుదోవ పట్టిస్తూ ఉద్దేశపూర్వకంగా తుడందెబ్బ నాయకులు మైపతి అరుణ్ కుమార్ తెలంగాణ లంబాడీల (బంజార) లపై అప్రజాస్వామీకంగా అనుచిత వాక్యలు చేస్తూ, గిరిజన లంబాడీలను వ్యక్తిగతంగా దుషిస్తూ, బంజారాల భాష, వేషధారణ, పండుగలు, సంస్కృతి సాంప్రదాయల కించపరిచేల మాట్లాడుతూ, లంబాడీల సంతానాన్ని పంది సంతానంతో, లంబాడీ తల్లులను పందులతో పోలుస్తూ అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేస్తు, మరోవైపు తెలంగాణ సమాజంలో లంబాడీలను క్రిమినల్స్ గా, ద్రోహులుగా, దోషులుగా చిత్రీకరిస్తూ వరుస సభలు, మీడియా సమావేశాల్లో యావత్ లంబాడీల(బంజారా) బిడ్డల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేల వ్యవహరిస్తున్న తీరును తప్పుపడుతు రాష్ట్ర డి జి పి దృష్టి కి తీసుకెళ్లిన లంబాడీల ఐక్యవేదిక .

తుడుందెబ్బ నాయకులు డా.మైపతి అరుణ్ కుమార్ వ్యవహార ధోరణి వల్ల ఏజెన్సీలోని కోయ, గోండు, లంబాడీల తెగల మధ్య వివాదం అగ్గి రాజుకునే అవకాశం ఉంది , కావున అలాంటి అల్లర్లను ప్రేరేపించేల, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేల వ్యవహరిస్తున్న సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్న వారిని చట్టపరమైన చర్యలు తీసుకుని, కట్టుదిట్టం చేసి శాంతిభద్రతలకు కాపాడాలని మనవి చేసిన గిరిజన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ కుమార్ జాదవ్ మరియు ఉద్యోగ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర డి జి పి కి యావత్ లంబాడీల (బంజార) బిడ్డల మనోభావాలను దెబ్బతీసేల సమాజంలో అవమానించేలా జరుగుతున్న దాడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందచేయడం జరిగింది .

లంబాడీల (బంజారా) సంస్కృతి సాంప్రదాయలపై అనుచిత వాఖ్యలు చేస్తు, జాతిని దుషిస్తూ అవమాన పరుస్తూ, తెగల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేల వ్యవహరిస్తున్న తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ ను ఉపేక్షించకూడదు అని విన్న వించడం జరిగింది.

ఈ కార్య క్రమంలో లంబాడీల ఐక్య వేదిక వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సమన్వయ కర్త ఇస్లావత్ భిగన్న నాయక్, రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్, రాష్ట్ర కన్వీనర్ మూడావత్ శంకర్ నాయక్, గోల్కొండ జోనల్ సమన్వయ కర్త కృష్ణ కుమార్ రావత్, గోల్కొండ జోనల్ ఇంచార్జి బాలు గూగులోతు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూగులోత్ ప్రవీణ్ నాయక్, రాష్ట్ర యువజన విభాగ జాయింట్ సెక్రటరీ సుమన్ నాయక్ ,రాష్ట్ర విద్యార్థి విభాగ కార్య దర్శి కొర్ర రాజేష్ చౌహాన్, మునగనూరు సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సూర్యా రాథోడ్, ప్రధాన కార్య దర్శి ఝాంజ్య నాయక్ కేతావత్ లు పాల్గొన్నారు

# ఏసుక్రీస్తు ప్రేమ మందిరాన్ని, చర్చిని కూల్చిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

● సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు



**సి కె న్యూస్ చింతకాని, ప్రతినిధి.** బోనకల్ మండలంగోవిందపురం ఎల్ గ్రామం, ఊరుబయట ఉన్న ఏసుక్రీస్తు ప్రేమమందిరాన్ని,( చర్చి )కూల్చిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎం గిరి డిమాండ్

చర్చిని కూల్చిన ప్రదేశాన్ని గ్రామస్తులతో కలిసి సందర్శించి ఆ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ గోవిందాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి రాంబాబు ఏడు సంవత్సరాల నుండి వారసత్వంగా వచ్చిన తన పట్టా భూమిలో ఏసుక్రీస్తు చర్చిని తన స్వయంకృషితో రేకుల షెడ్డు తో నిర్మించుకొని తనవిశ్వాసాలు ఆధారంగా ప్రార్థనలు నడుపుకుంటున్నాడు ఎవరికి ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నడుస్తున్న చర్చిని గత రాత్రి 9:30 ప్రాంతంలో కొందరు దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఉన్మాదంతో మత పిచ్చితో ఒక జెసిపి లాంటి యంత్రంతో రేకుల షెడ్ ని కూల్చి వేసినట్లుగా స్పష్టంగా అక్కడ ఆనవాళ్లు కనపడుతున్నాయి కూల్చివేత మనుషులతో అయ్యే పని కాదని కావాలనే కుట్రతో అరాచకాలు చేయాలని వక్రబుద్ధితో చేసినట్టు ఎవరికైనా అర్థమైద్ది స్వయంగా వచ్చి పరిశీలించిన తెలిసిపోద్ది, ఆస్థలంలో సిమెంటు ఇనుము తో నిర్మించినటువంటి ఏసుక్రీస్తు శిలువను తీసుకొని నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్లో పడవేసినారు ఇది మనుషులకు సాధ్యం కాదు అది చాలా బరువు గల సిలువ, జెసిపి గాని ప్రోక్లైన్లతో గాని తీసుకుపోయి చర్చికి కొద్ది దూరంలో ఉన్న కాలువలో పడవేయటం దుర్మార్గమైన అనాగరికమైన చర్య,, ఇది ఒక్కరు ఇద్దరితో అయ్యే పని కాదని దీని వెనక ఎవరెవరు ఉన్నారో వాస్తవాలు బయటికి రావాలి, ముఖ్యంగా గ్రామం, మరియు మండలంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు స్పందించాలని ఇటువంటి అరాచకమైన చర్యలను అందరూ ఖండించాలని కోరుతున్నాము

9:30 ప్రాంతం రాత్రి అంటే అది రాకపోకలు జరిగే టైమే, పెద్ద సమయమే కూడా కాదు అంత ధైర్యంగా ఒక మత విశ్వాసానికి సంబంధించిన చర్చిపై దాడి చేసి ధ్వంసం చేయడం మామూలు విషయం కాదని ఇది క్రైస్తవుల మత విశ్వాసాల పై జరిగిన దాడిగా భావిస్తున్నాం ఈ దాడి చేసిన వారు,,దాడి వెనక ఉన్నవారు ఎంతటి పెద్దవారైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం, ఈచర్చి ధ్వంసం ఘటనపై ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థతో తో విచారణ జరిపించాలని కోరుతున్నాం

పక్కనే నిర్మాణంలో ఉన్న ఇంటర్నేషనల్ ఇంటిగ్రేట్ స్కూల్ చుట్టూరా పెద్దపెద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని చర్చికి కొద్ది దూరంలో ఉన్న ఎల్లమ్మ గుడి దగ్గర కూడా సీసీ కెమెరాలు ఉన్నాయని తక్షణమే అధికారులు ఆసీసీ ఫుటేజీని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాం ఇది మత విశ్వాసాలకు సంబంధించిన సున్నితమైన అంశం నేడు దేశ వ్యాప్తంగా క్రిస్టియన్ల పై చర్చిలపై దాడులు జరుగుతున్న విషయం నిత్యం చూస్తున్నాం ఈ చర్చిని ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రశాంత వాతావరణం ఉండేలాగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారుద

# ఘోర రోడ్డు ప్రమాదం స్పాట్లో ఒకరు మృతి మరొకరు పరిస్థితి విషమం



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని పెద్ద మండవ గ్రామం నుండి ఖమ్మం వస్తున్న బైకును ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే ఒకరు మరణించగా ఇంకొకరు పరిస్థితి కూడా విషమించినట్లు సమాచారం

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మరియు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్ష పదవికి దరఖాస్తుల ఆహ్వానం




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తులను కోరడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తు చేయుగలరు. వారి దరఖాస్తుతో పాటు తమ బయోడేటాకాపీని నేడు ఉదయం 10.00 గంటల నుండి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో అందజేయాలని కోరారు. ఆ దరఖాస్తులను ఏ ఐ సి సి అబ్జర్వర్ క్షుణ్ణంగా పరిశీలించి అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

మధ్యాహ్నం 01.00 గంటల నుండి సాయంత్రం 07.00 గంటల వరకు నాయకులకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏ ఐ సి సి అబ్జర్వర్ అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# 400 కోట్ల పైగా అక్రమార్జన చేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం విడ్డూరం...



● కాంగ్రెస్ పార్టీ తవ్విన కాలువలకు బొక్కలు పెట్టి సాగునీరు అందించామనేది హాస్యాస్పదం...

● రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు అక్టోబర్10 (సి కే న్యూస్)** పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలను మోసం చేసి కోట్ల ప్రజాధనాన్ని అక్రమంగా ఆర్జించిన మీరు తెలంగాణ ప్రజలకు మీ చర్మంతో చెప్పులు కుట్టించిన తప్పులేదని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదికలో,పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామ రైతువేదికలో వ్యవసాయ శాఖ తరపున ఏర్పాటు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం రైతులకు అందజేయవలసిన రాయితీ పనిముట్లను,రాయితీ విత్తనాలను, రాయితీ ఎరువులను, రాయితీపై స్పింక్లర్లను, రాయితీపై డ్రిప్ పైపులను, రాయితీపై అందించే యాంత్రికరణ తోపాటు ఇంకా అనేక వాటిని పూర్తిగా బందు పెట్టి కేవలం రైతుబంధు పేరుతో రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. వనపర్తిలో భూకబ్జాలు చేసి చెరువు కట్టల పేరున అభివృద్ధి మాటున రూ.400 కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన వ్యక్తులకు బాకీ కార్డులు పట్టుకొని తిరిగే అర్హత ఎక్కడిదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మొదటినుంచి రైతులని ఆదుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వమేనని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలు తవ్వి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి ఒక్క ఎకరానికి కూడా నేటికి నీళ్లు అందివ్వలేదని ఆయన విమర్శించారు. గతంలో తవ్విన కాలువలతోనే నేటికీ పాలమూరు సస్యశ్యామలంగా ఉందని, కేవలం డబ్బు సంపాదించాలనే నెపంతోనే ప్రాజెక్టులను వాడుకున్నారే తప్ప సాగునీరు అందించిన పాపాన పోలేదన్నారు. నేడు వనపర్తి లో ఓ వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిందని కార్డులు ముద్రించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నాడని,కొత్తగా జిల్లా ఏర్పాటయిన నాడు నిర్మించుకున్న ఎస్పీ కార్యాలయం మెడికల్ కళాశాల రోడ్ల వెడల్పు లాంటి అనేక పనులు చేసిన కాంట్రాక్టర్లకు దాదాపు 400 కోట్ల రూపాయలు బాకీ పడ్డ సన్నాసులు నేడు బాకీ కార్డులు పట్టుకుని తిరగడం హాస్యాస్పదం అని విమర్శించారు. పెబ్బేరు పట్టణంలో సంత దోచుకునేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులు, గుమ్మడం గ్రామంలో పాఠశాల పరిసరాల్లో ఉన్న మూడు ఎకరాలను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నించిన నాయకులు నేటికీ ప్రజలకు బాకీ పడి ఉన్నారని ఆ బాకీలు తీర్చి ప్రజల్లో బాకీ కార్డు ప్రదర్శిస్తే సంతోషిస్తామని ఆయన అన్నారు. పాలమూరు బిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదవిలో ఉన్నంతకాలం పాలమూరు అభివృద్ధికి పాటుబడతానని అందుకు కావలసిన నిధులను ప్రతి ఏటా 25 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మనకందరికీ అండగా ఉందని కాంగ్రెస్ పార్టీ తోనే నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీలాంటి అనేక కార్యక్రమాలు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వేరుశనగ పంట సాగు చేసుకునే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వనపర్తి నియోజకవర్గానికి మొత్తం 2500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఇందులో మొదటి విడుదల 890 క్వింటాలను నేడు అధికారులు అన్నదాతలకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలు ఏ సందర్భంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీని అఖండ విజయం సాధిస్తుందని దగాకో ర్ ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే ప్రసక్తిలో లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి , విజయ వర్ధన్ రెడ్డి,పెబ్బేరు మండల సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు రమేష్ గౌడ్,పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి,వెంకటస్వామి,నాయకులు రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్,యాపర్ల రాంరెడ్డి,గుమ్మడం రామ్ రెడ్డి,రంజిత్ కుమార్ శ్రీరంగాపురం నాయకులు శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు


# మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డికి మంత్రిపొంగులేటి శుభాకాంక్షలు

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు రామసహాయం సురేందర్ రెడ్డి 94వ జన్మదినాన్ని శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిపొంగులేటి పూల బోకే అందజేసి సురేందర్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రశంసించారు. ఆయన దీర్ఘాయుష్మాన్ కావాలని, ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.



# బీసీలకు మేలు జరుగుతుంటే బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఓర్వలేకపోతున్నారు.....

కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు



**పెబ్బేరు అక్టోబర్10 (సి కే న్యూస్)** బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలవి కపట ప్రేమ అని కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు ఆరోపించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...రేపటి నుంచి బీఆర్ఎస్,బిజేపి పార్టీల్లో ఉన్న బిసి రాజకీయ నాయకులు అందరూ రాజకీయాలు వదిలేసి సన్యాసుల్లో కలవండని హితవు పలికారు. కోర్టులో కేసులు వేసి..గవర్నర్,ని సంతకం పెట్టకుండా చేసి నిన్న కోర్టు తీర్పు రాగానే సిగ్గు లేకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న చిల్లర గాళ్లు మీ మోఖాలు అద్దాల్లో చూసుకుంటే మంచిదని అన్నారు. సుప్రీంకోర్టుకి వెళ్లిన బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు వదిలిపెట్టేదే లేదని ఇది కాంగ్రెస్ పార్టీ నైజం అని అన్నారు. బీసీ బిల్లును ఆపింది బీజేపీ,బీఆర్ఎస్సేనని ఆరోపించారు బీసీలకు మేలు జరుగుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ చేసిన చట్టమే బీసీలకు ఉరితాడుగా మారిందన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం తెచ్చింది కేసీఆరేనన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రల వల్లే బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత మా ఆలోచన చెప్తాం. రాష్ట్రంలో శాస్త్రీయంగా సర్వే నిర్వహించాం. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని బీఆర్ఎస్ చట్టం చేసింది. గతంలో బీఆర్ఎస్ చేసిన చట్టం ఓబీసీలకు ఉరితాడుగా మారింది. బీజేపీ, బీఆర్ఎస్ లకు చిత్తశుద్ధి లేదు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పిటిషన్ పై ఎందుకు ఇంప్లీడ్ కాలేదు. బీసీల నోటికాడ ముద్దను లాక్కున్నాయి. పక్కా లెక్కలతో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాం. బిజెపి బీఆర్ఎస్ దుష్టులు,దుర్మార్గులు అడ్డుకున్నా సర్వే పక్కాగా చేశాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. బీఆర్ఎస్, బీజేపీ బీసీ వ్యతిరేకులు. బీసీలు అమాయకులు కాదు అన్నీ గమనిస్తున్నారు. సైంటిఫిక్ సర్వే చేసి బిల్లు చేశాం. రిజర్వేషన్లను అడ్డుకుంది బీజేపీ,బీఆర్ఎస్సే. బీసీ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉంది. బీజేపీ ఆధ్వర్యంలోనే కేంద్రం బిల్లును ఆపుతోంది. ప్రభుత్వం బిల్లు పాస్ చేసి పంపితే గవర్నర్ ఎందుకు ఆమోదించరు. మేం గవర్నర్ కు బిల్లు పంపి ఆరు నెలలు అవుతుంది. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం అని అన్నారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీ రెండు కలసి బీసీల నోట్లో మన్ను పోశారు కదా మీకు దమ్ము ధైర్యం ఉంటే మీకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలను ఓట్లు అడగండి మిమల్ని చీపుర్లతో చెప్పులతో తరిమి తరిమి కొట్టి మీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## బొల్లి మచ్చ పోయేదెలా?

**సమస్య:** నాకు 32 ఏళ్లు. 14 ఏళ్లుగా ముఖం మీద, మెడకి కాస్త పైభాగాన బొల్లి మచ్చ ఉంది. చాలా మందులు వాడాను. నాలుగేళ్లు పథ్యం కూడా చేశాను. అసలు తగ్గటం లేదు. ముఖం మీద మచ్చ ఉండటం వల్ల నలుగురిలోకి రావాలంటే ఇబ్బందిగా ఉంది. ఈ బొల్లి మచ్చలు పూర్తిగా తగ్గుతాయా?

**సలహా:** బొల్లి (విటిలిగో) అనేది స్వీయ రోగనిరోధక జబ్బు. అంటే రోగనిరోధక కణాలు పొరపాటున మన శరీరం మీదే దాడి చేయటంతో వచ్చేదన్నమాట. ఇక్కడ టీ కణాలు చర్మంలో రంగును ఉత్పత్తి చేసే మెలనోసైట్ల మీద దాడి చేయటం బొల్లికి దారితీస్తుంది. ఆరు వారాల వరకూ కొత్త మచ్చలు రాకపోతే దాన్ని స్టేబుల్ విటిలిగో అంటారు. మీకు 14 ఏళ్లుగా మచ్చ అలాగే ఉందంటున్నారు. అందువల్ల అది స్టేబుల్ విటిలిగో అనే తోస్తోంది. పై కనురెప్పలు, పెదవులు కదులుతుంటాయి కాబట్టి అక్కడ చికిత్స చేయటం కాస్త కష్టం. కానీ మీరు మెడకి కాస్త పైభాగాన మచ్చ ఉందంటున్నారు. కాబట్టి తగ్గే అవకాశముంది. ఇందుకు ఎక్సైమర్ లేజర్ (308 వేవ్‌లెంథ్) చికిత్స బాగా ఉపయోగపడుతుంది. ఇది టి కణాల చురుకుదనాన్ని తగ్గిస్తుంది. దీంతో రంగు కణాలు ఉత్తేజితమై మచ్చ నయమవుతుంది. వారానికి ఒకసారి చొప్పున మార్పు కనిపించేంతవరకూ దీన్ని తీసుకోవచ్చు. దీంతో పాటు స్టిరాయిడ్, ట్యాక్రిమస్ పూతమందులు.. జాక్ఇన్‌హిబిటార్ రకం మాత్రలు వాడుకోవచ్చు. పంచ్ గ్రాఫ్టింగ్, ఇతర భాగాల నుంచి మెలనోసైట్లను సంగ్రహించి.. వాటిని వృద్ధి చేసి మచ్చ ఉన్నచోట ఇవ్వటం వంటి చికిత్సలూ అందుబాటులో ఉన్నాయి. పథ్యంతో పెద్దగా ఉపయోగమేమీ ఉండదు. కానీ పులుపు, సి విటమిన్ తగ్గించుకుంటే మంచిది. యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే బీటాకెరటిన్ మేలు. ఇది క్యారెట్, బీట్‌రూట్ వంటి వాటిల్లో ఉంటుంది.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

### చేపలు, కోడిగుడ్లు మంచివి

### క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

### వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి
పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి
స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**


మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# ఆ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ కోసం కళావతి!





'బేబిజాన్' తో కీర్తి సురేష్ బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ తొలి సినిమా అమ్మడికి డిజాస్టర్ నే మిగిల్చింది. విజయంతో బాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు అందుకుంటుందనుకుంటే? అందుకు ఆస్కారం లేకుండా పోయింది. ఇటు తెలుగులో కూడా అవకాశాలు రాలేదు. ప్రస్తుతం తమిళ్ లో రెండు సినిమాలు చేస్తోంది. 'రివాల్వర్ రీటా', 'కన్నె వేడి' చిత్రాల్లో నటిస్తోంది. మరి బాలీవుడ్ సంగతేంటి? అక్కడ లైట్ తీసుకున్నట్లేనా? అంటే నో ఛాన్స్ అంటూ మరో కొత్త ఛాన్స్ తో మురిపించేలా ఉంది.

**కీర్తి కి మరో బాలీవుడ్ ఛాన్స్:**

యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ కి జంటగా ఓ సినిమాలో ఛాన్స్ అందుకుందని బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇంతకీ ఏంటా సినిమా? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్-లవ్ రంజన్ మరోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇద్దరు కలిసి ఐదవ సినిమా చేస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసిందే. ఇటీవలే లవ్ రంజన్ కీర్తికి టచ్ లో కి వెళ్లి స్టోరీ నేరేట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కార్తీ కూడా పాత్ర నచ్చడంతో సానుకూలంగా స్పందించిందిట. అయితే ఆ పాత్రకు సంబంధించి టెస్ట్ షూట్ నిర్వహించిన తర్వాతే హీరోయిన్ ఎంపిక ఫైనల్ అవుతుందని లవ్ రంజన్ చెప్పాడుట.

**ఫైనల్ డెసిషన్ ఎప్పుడో:**

కీర్తితో పాటు మరో నలుగురు బాలీవుడ్ హీరోయిన్లకు స్టోరీ నేరేట్ చేసారుట. అందులో ఇద్దరు భామల్ని టెస్ట్ షూట్ అనంతరం ఎంపిక చేస్తారని వార్తలొస్తున్నాయి. మరి టెస్ట్ షూట్ లో కీర్తి ఫెయిల్ అవుతుందా? పాస్ అవుతుందా? అన్నది ఇప్పుడే తేలదు. అందుకు సమయం పడుతుంది. వాస్తవానికి ఏ నటినైనా బాలీవుడ్ మేకర్స్ టెస్ట్ షూట్ నిర్వహిచంచిన తర్వాత స్టోరీ నేరేట్ చేస్తుంటారు. పాత్రకు సెట్ అవుతుందా? లేదా? అన్నది అక్కడే తేల్చేస్తారు.

**కొత్త ఏడాదిలో షురూ:**

కానీ లవ్ రంజన్ తాను ఎంపిక చేసిన నలుగురు భామలు పాత్రలకు పోటా పోటీగా ఉన్నారు? అన్న ధీమాతో టెస్ట్ షూట్ కి వెళ్లకుండానే స్టోరీ నేరేట్ చేసినట్లు తెలుస్తోంది. కానీ హీరోయిన్ ఛాన్స్ అన్నది ఇద్దరికే ఉంటుంది. మరి మిగతా ఇద్దరు భామల్ని ఇతర పాత్రలకేమైనా పరిశీలిస్తున్నాడా? మరేదైనా సినిమాకు పరిశీలిస్తున్నాడా? అన్నది తేలాలి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. గత చిత్రాల్లాగే బలమైన వినోందం, సంగీతం కామెడీ ఎంటర్ టైగనర్ గా సాగే చిత్రమిది. అన్ని అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు.



# నాని టార్గెట్ మిస్ అవుతున్నట్టేగా?



ఎంత ప్లాన్ చేసుకున్నా ఏదైనా సరే జరిగే టైమ్ వచ్చినప్పుడే జరుగుతుంది. సినిమాలు, వాటి రిలీజ్‌లు కూడా అంతే. అందుకే ముందు ఎన్ని అనుకున్నా సరే కొన్ని విషయాల వల్ల సినిమాల షూటింగులు లేటవుతూ ఉంటాయి. ఫలితంగా రిలీజ్ కూడా అనుకున్న టైమ్ కు అవదు. సినీ ఇండస్ట్రీలో అలా ఒక డేట్ అనుకుని, కుదరక మరో డేట్ కు వాయిదా పడ్డ సినిమాలెన్నో.

**రిలీజ్ డేట్ విషయంలో ప్రీ ప్లాన్డ్ గా..**

అయితే పరిస్థితులు ఎలా ఉన్నా నేచురల్ స్టార్ నాని మాత్రం తన సినిమా షూటింగ్, రిలీజ్ డేట్ విషయంలో మాత్రం చాలా ప్రీ ప్లాన్డ్ గా ఉంటారు. అందుకే ఆయన సినిమాలెప్పుడూ చెప్పిన డేట్ కే వస్తాయి. రీసెంట్ టైమ్స్ లో నాని హీరోగా వచ్చిన సినిమాలేవీ రిలీజ్ డేట్ టార్గెట్ ను మిస్ అయింది లేదు. రిలీజ్ డేట్ ను చాలా ముందుగానే అనౌన్స్ చేసే అలవాటున్న నేచురల్ స్టార్ నాని ఇప్పుడు తన టార్గెట్ ను మిస్ అవుతున్నారు.

**ఆలస్యమవుతున్న ది ప్యారడైజ్ షూటింగ్**

ఆ సినిమా మరేదో కాదు. ది ప్యారడైజ్. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారం జరగడం లేదని, అనుకున్న దాని కంటే షూటింగ్ లేటవుతుందని తెలుస్తోంది. అందుకే ది ప్యారడైజ్ ముందు చెప్పినట్టు నెక్ట్స్ ఇయర్ సమ్మర్ లో రిలీజ్ కావడం లేదని, సమ్మర్ తర్వాత మాత్రమే ది ప్యారడైజ్ రిలీజవుతుందని అంటున్నారు.

**స్క్రిప్ట్ లేటవడం వల్లే..**

హిట్3 సినిమా తర్వాత ది ప్యారడైజ్ షూటింగ్ మొదలుపెట్టడానికి నాని శ్రీకాంత్ ఓదెల కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. స్క్రిప్ట్ లేటవడం వల్ల షూటింగ్ కూడా ఆలస్యమవుతుందని, దాని వల్ల రీసెంట్ షెడ్యూల్స్ కూడా టైమ్ ప్రకారం పూర్తవలేదని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ది ప్యారడైజ్ షూటింగ్ 2026 మార్చి లాస్ట్ వీక్ వరకు పొగిడించబడుతుందని అంటున్నారు. మార్చి ఆఖరి వారం వరకు షూటింగ్ అంటున్నారంటే కచ్చితంగా సినిమా చెప్పిన డేట్ కు రాదని కన్ఫర్మ్ అయిపోవచ్చు. ఎలాగూ రిలీజ్ డేట్ టార్గెట్ మిస్ అవుతుంది కదా అని శ్రీకాంత్ ఈ మూవీని మరింత పకడ్బందీగా ప్లాన్ చేసి, ఈ సినిమాతో దసరాను మించిన సక్సెస్ అందుకోవాలని భావిస్తున్నాడట. అయితే ఈసారి మాత్రం షూటింగ్ మొత్తం పూర్తయ్యాకే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయాలనుకుంటున్నారట మేకర్స్. సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.